-మల్లాది వెంకట కృష్ణమూర్తి

# ఫోన్ దొంగ

"హలో సిఐ స్పీకింగ్" చెప్పాడు విద్యాసాగర్

"సిఐ విద్యాసాగర్‌గారేనా?" ప్రశ్నించిందో మొగకంఠం అవతల నించి

"అవును. మీ పేరు?"

"నా పేరు శంకర్రావు. మీరు గుంటూరు ఏసి కాలేజీలో ఎయిటీటూలో బిఎస్సీ చదివిన విద్యాసాగరేనా?" మళ్ళీ ప్రశ్నించిందా కంఠం.

"అవును ఏం కావాలి మీకు?"

"నన్ను గుర్తుపట్టలేదా? నీ పక్కనే కూర్చునే వాడ్ని."

"ఎవరూ పసివాడా నీవు?"

విద్యాసాగర్ మొహంలో చిన్న చిరునవ్వు తళుక్కుమంది.

"అవును. అమ్మయ్య గుర్తొచ్చానన్నమాట."

"ఎక్కడున్నావు? ఏంచేస్తున్నావు?"

"హైదరాబాద్‌లోనే. రిజర్వ్ బేంక్‌లో పనిచేస్తున్నాను. ఇందాక పేపర్ తిరగేస్తుంటే బదిలీలలో నీ పేరు కనపడింది. నీవు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో చేరావని గుర్తు. నువ్వవునో కాదో తెలుసుకోడానికి ఫోన్ చేశాను" చెప్పాడు శంకర్రావు.

"నేనే. ఓసారి స్టేషన్‌కి రారాదు? నిన్ను చూసి చాలా కాలం అయింది"

"తప్పకుండా. నాకు చాలా రోజులుగా ఓ ప్రాబ్లం వుంది. దాన్ని నీవు సాల్వ్ చేస్తావేమోనని ఆశ."

"ఐ విల్ ట్రయ్."

"నీ పక్కన కిటికీ లోంచి చూస్తే పచ్చ మేడ కనబడుతోందా?"

విద్యాసాగర్ అటు చూసి అవునని చెప్పాడు వెంటనే.

"దానిమీద చిన్న ఇల్లు? కనబడుతోంది. ఏం?"

"అందులోనే నేను వుండేది".

"ఓ! నాకు చాలా దగ్గరన్నమాట. ఇప్పుడెక్కడినుంచి మాట్లాడుతున్నావు?" ప్రశ్నించాడు విద్యాసాగర్.

"ఆదివారం కదా. ఇంటి నించే. రారాదు?"

"ఓకే వెంటనే వస్తాను"

రిసీవర్ పెట్టేసి విద్యాసాగర్ లేచి యూనిఫాం నుంచి సివిల్ డ్రస్‌లోకి మారాడు. నాలుగైదు నిమిషాల్లో శంకర్రావు ఇంటికెళ్ళాడు.

"అరె! నీకు బాగా బట్టతల వచ్చేసిందే?" ఆశ్చర్యంగా అడిగాడు విద్యాసాగర్ శంకర్రావు చాపిన చేతిని అందుకుని కరచాలనం చేస్తూ

"అవును ఇంకా నన్ను పసివాడు అని ఎవరూ పిలవకుండా వచ్చేసింది" నవ్వుతూ జవాబు చెప్పాడు శంకర్రావు.

కాలేజీలో శంకర్రావుకి వచ్చిన ఆ నిక్‌నేమ్ గురించి ఇద్దరూ మాట్లాడుకుని నవ్వుకున్నారు. ఓ రోజు తెలుగు క్లాసులో లెక్చరర్ పాఠం మధ్యలో ఆపి, ప్యూన్ తెచ్చిన నోటీస్‌ని చదివి సంతకంచేసి పంపాక విద్యార్థుల నుద్దేశించి అడిగాడు

మనం ఇప్పుడు ఎక్కడున్నాం అని. శంకర్రావు లేచి "వరూధిని పాలిండ్ల దగ్గరున్నామండి" అన్నాడు. ఆ లెక్చరర్ వెంటనే "అయితే నువ్వింకా పసివాడివేనన్న మాట. పాలిండ్ల దగ్గర కాదు. స్థనాల దగ్గరున్నాం" అన్నాడు. క్లాసంతా ఘొల్లుమంది.

దాంతో శంకర్రావుకి 'పసివాడు' అన్న నిక్‌నేమ్ స్థిరపడిపోయింది.

"ఏమిటి నీ ప్రాబ్లం?" అడిగాడు విద్యాసాగర్ వుభయకుశలోపరి అయ్యాక.

"ఫోన్ బిల్" చెప్పాడు శంకర్రావు.

"ఎక్కువ వస్తోందా?"

"బాగా. అయిదారు నెలల క్రితం దాకా నాకు వెయ్యి రూపాయలు మించి బిల్లు వచ్చేదికాదు. గత రెండు బిల్లులు ఎంతొచ్చాయో నువ్ చూడు"

శంకర్రావు ఇచ్చిన ఆ బిల్‌ని మొత్తం చూసాడు విద్యాసాగర్. ఒకటి ఏడువేల నాలుగువందల ఏభై మూడుకి, ఇంకొకటి తొమ్మిది వేల నూట పధ్నాలుగుకి వచ్చింది.

"అయిదారు నెలల క్రితం దాకా నాకు వెయ్యి రూపాయలు మించి బిల్లు వచ్చేదికాదు. గత రెండు బిల్లులు ఎంతొచ్చాయో నువ్ చూడు"

శంకర్రావు ఇచ్చిన ఆ బిల్‌ని మొత్తం చూసాడు విద్యాసాగర్. ఒకటి ఏడువేల నాలుగువందల ఏభై మూడుకి, ఇంకొకటి తొమ్మిది వేల నూట పధ్నాలుగుకి వచ్చింది.

"కాల్స్ పెరిగి వుంటాయి."

"అవును. అందుకే బిల్లు కూడా పెరిగింది. కాని నేను చెయ్యలేదా కాల్స్" చెప్పాడు శంకర్రావు.

"కాల్స్ పెరిగి వుంటాయి."

"అవును. అందుకే బిల్లు కూడా పెరిగింది. కాని నేను చెయ్యలేదాకాల్స్" చెప్పాడు శంకర్రావు.

ఆ రెండు బిల్స్‌లోని ఎస్.టి.డి. కాల్స్‌లో కొన్ని పింక్ రంగు హైలైట్ పెన్‌తో హైలైట్‌చేయబడి వున్నాయి.

"ఆ పింక్‌వి నేను చేయని కాల్స్. మిగిలినవి నేను చేసినవి"

"ఇవన్నీ ఇంటర్నేషనల్ కాల్స్... అన్నీ అమెరికావే... ఒకటి రెండు మాత్రం బ్రిటన్‌కి చేసినవి" నంబర్లని శ్రద్ధగా పరిశీలించిన విద్యాసాగర్ చెప్పాడు.

"అవును. అవి నేను చేసినవి కావు"

"మీ ఆవిడ కాని, ఇంట్లో ఇంకెవరయినా కాని చేశారేమో!"

"మా ఆవిడ కానుపుకి వెళ్ళాక వచ్చిన బిల్స్ ఇవి.. బైదిబై ఆఖరి కానుపది. నాకు ఓ కుర్రాడు. నాలుగేళ్ళు. ఇప్పుడు కూతురు పుట్టింది. వచ్చే నెల్లో వస్తుంది. సిజేరియన్ ఆపరేషన్ అయింది"

"కంగ్రాట్స్. ఇంట్లో ఇంకెవరెవరు వుంటున్నారు?"

"నేను. నా బావమరిది. రెండు నెలల క్రితం దాకా వాడు నా దగ్గరే వున్నాడు. హాస్టల్‌లో సీట్ వస్తే వెళ్ళిపోయాడు. ఇంటర్ ఫైనల్ చదువుతున్నాడు".

"అతను చేసి నాకు తెలీదని అబద్ధం ఆడాడేమో?" ప్రశ్నించాడు విద్యాసాగర్.

" ఊహు. వాడికా బుద్ధిలేదు. పైగా నా వైపు కాని, వాడి వైపు కాని ఎవరూ విదేశాల్లో లేరు. అదే నిజం అనుకుంటే, తర్వాతి బిల్లులో వచ్చిన కాల్స్ సంగతేమిటి? అప్పటికే వాడు హాస్టల్‌కి షిఫ్ట్ అయ్యాడు"

"ఈ కాల్స్ చేసిన టైమ్‌లన్నీ అర్ధరాత్రివేళ."

"అవును. అది నేను గమనించాను. ఆ టైంలో నేను తలుపులన్నీ వేసుకుని నిద్రపోతుంటాను. దొంగాడి పనయితే వుట్టి ఫోన్‌కాల్స్ చేసుకుని వెళ్ళిపోడు కదా విలువయిన వస్తువులెన్నో వున్నాయి. ఎత్తుకెళ్ళడానికి"

"అర్ధరాత్రి బయట నించి ఎవరో వచ్చి ఫోన్ చేసారనుకోను నేను. ఏడు ప్లస్ తొమ్మిది. నాలుగు నెలల్లో పదహారుసార్లు దొంగతనంగా ఇంట్లో దూరి ఫోన్ చేసుకుని వెళ్ళడం అసాధ్యం. ఏదీ నీ ఫోన్ ఎక్కడుందో చూపించు."

బెడ్‌రూంలో మంచం ఎదురుగా టి.వి. మీద వున్న ఫోన్‌ని చూపించాడు శంకర్రావు. పరిశీలించి చూశాక చెప్పాడు విద్యాసాగర్.

"కిటికీలోంచి అందుకుని బయటి నించి ఎవరూ చేయలేరు. బహుశ టెలిఫోన్స్ ఆఫీస్‌లో మిస్‌యూజ్

అవుతూ వుండాలి. ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. కొంత డబ్బు తీసుకుని మన లైన్‌లోంచి ఇంకొకరు మాట్లాడుకునే సౌకర్యం ఇస్తుంటారక్కడ.

"ఇది డిపార్ట్‌మెంటల్ ఫోన్‌కాదు. టాటా ఫోన్."

"ఓ? టాటా ప్రయివేట్ కంపెనీ కనుక అక్కడ ఇలాంటివి జరగవు."

"వాళ్ళ పి.ఆర్.ఓ.ని కలిసి ఈ ప్రాబ్లం గురించి చెప్పాను. వాళ్ళ సిస్టంస్ గురించి వివరించాడతను. అవి ఎంత పకడ్‌బందీ అంటే, వాళ్ళ ఉద్యోగస్థులు ఇలాంటి మోసం చేయడం అసాధ్యం. ఈ మతలబ్ జరిగేది వాళ్ళ దగ్గరకాదు"

విద్యాసాగర్ చిన్నగా తల పంకించి చెప్పాడు.

"ఆల్‌రైట్ వైర్‌ని ఎవరయినా టేప్‌చేసి మిస్‌యూజ్ చేస్తున్నారేమో చూద్దాం"

విద్యాసాగర్ లైనింగ్‌ని జాగ్రత్తగా పరిశీలించాడు. అతనికి అలాంటి ఛాయలేం కనిపించలేదు.

"అప్పటికీ నా కార్డ్‌లెస్ హేండ్‌సెట్‌ని ప్రతి రాత్రి నా దిండు కిందే వుంచుకుని పడుకుంటున్నాను. అయినా నో యూజ్."

"నేనో పని చేస్తాను. మా డిపార్ట్‌మెంట్ నుంచి ఈ విషయాలు తెలిసిన టెక్నీషియన్ని పంపిస్తాను. వైర్ టేపింగ్ విషయాలు అతను ఖరోగా చెక్‌చేస్తాడు. అప్పుడేమైనా వుంటే బయటపడొచ్చు". శంకర్రావు తన ఫేమిలీ ఫోటో ఆల్బం చూపించాడు విద్యాసాగర్‌కి. ఇద్దరూ సమోసాలు తిని టీ తాగుతూ తమ పాత మిత్రులని గురించి మాట్లాడుకున్నారు. పై ఆదివారం తనింటికి భోజనానికి రావలసిందిగా విద్యాసాగర్ శంకర్రావుని ఆహ్వానించాడు.

* * *

సోమవారం రాత్రి ఎనిమిదిన్నరకు వచ్చాడు విద్యాసాగర్ చెప్పిన టెక్నీషియన్. సివిల. దుస్తుల్లో వున్న అతను శంకర్రావు ఫోన్ వైరింగ్‌ని ఏదో పరికరంతో చెక్ చేశాడు. తర్వాత తల అడ్డంగా వూపి చెప్పాడు.

"ఊహు మీ ఫోన్‌ని ఎవరూ టేప్‌చేసి మిస్‌యూజ్ చేయడంలేదు" ఈలోగా విద్యాసాగర్ ఆ ఫోన్ నంబర్లు అమెరికాలో, ఇంగ్లండ్‌లో ఎవరివో తెలుసుకున్నాడు. అవన్నీ ప్రీమియం ఫోన్ నంబర్లని తేలింది.

శంకర్రావు ఆఫీసుకి ఫోన్‌చేసి అతను లైన్‌లోకి రాగానే అడిగాడు.

"ఆ ఇంటర్నేషనల్ కాల్స్ అన్నీ ఛాట్ అండ్ సెక్స్ లైన్స్ కంపెనీలవి. వాటికి ఫోన్ చేస్తే మీటర్ వేగంగా తిరిగి బిల్ పెరుగుతుంది"

"ఐసీ. వాటి ప్రకటనలు చాలాసార్లు పేపర్లో చూశాను."

"పసివాడా? నీవుగాని చెయ్యలేదుగా!"

నవ్వుతూ అడిగాడు విద్యాసాగర్.

"ఇడియట్‌లా మాట్లాడకు"

"ఆ ఫోన్‌కాల్స్ చేసిన రాత్రివేళ నీ మిత్రులెవరూ వచ్చి మీ ఇంట్లో పడుకోలేదుగా!"

"అసలే రాత్రుళ్ళు. నా మిత్రులెవరూ మా ఇంట్లో పడుకోలేదు"

"రోజూ రాత్రుళ్ళు పడుకోబోయే ముందు ఇకనుంచి టేబుల్ సొరుగులు, పంచదార డబ్బాలు అవీ చెక్ చేస్తుంటా. లోపల ఎవరయినా దాక్కున్నారేమోనని"

"నీకు జోక్‌లా వుంది"



"కాదు. ఇంకోసారి ఇడియట్‌లా మాట్లాడినా నీవు ఇడియట్‌వి కాబట్టి ఆ సంగతి తెలుసుకోలేకపోయావ్. రాత్రిళ్ళు మీ ఇంటిమీద ఓ కన్నేసి వుంచమని మా కాన్‌స్టేబుల్స్‌తో చెప్తాను. నాకయితే కనబడలేదు కాని, ఎవరో దొంగతనంగా రాత్రిళ్ళు మీ ఇంట్లోకి ప్రవేశిస్తున్నారు".

"ఇంపాజిబుల్"

"మీ బావమరిది వుండే హాస్టల్ ఏది?"

"దేనికి!"

"పనుంది కాని చెప్పు"

బి.హెచ్.ఇ.ఎల్. వెళ్ళే దారిలో వున్న ఆ హాస్టల్ ఎడ్రస్ చెప్పాడు శంకర్రావు. విద్యాసాగర్ తన పోలీస్ స్టేషన్ నుంచి ఎస్.ఐ.ని అక్కడికి పంపించాడు. మఫ్టీలో వెళ్ళిన ఆ ఐ.డి పార్టీ ఎస్.ఐ. ఎంక్వయిరీ చేసి విద్యాసాగర్‌కి చెప్పాడు. శంకర్రావు బావమరిది ఆ ఫోన్‌కాల్స్ చేయడానికి అర్ధరాత్రుళ్ళు హాస్టల్‌నించి శంకర్రావు ఇంటికి రావడంలేదని. హాస్టల్‌లోని పనివాడు హాస్టల్ తలుపుకి అడ్డంగా మంచం వేసుకుని పడుకుంటాడు. లోపలకి తెరచుకొనే ఆ తలుపుల్లోంచి ఎవరూ అతనికి తెలీకుండా బయటకి వెళ్ళలేరు. బయటికి వెళ్ళే ఇంకో తలుపు లోపల వేసిన తాళంకప్ప తాలుకూ చెవి హాస్టల్ ఆఫీస్ గదిలో

"మీ ఫ్రండ్ ఫోన్‌ని ఎవరూ మిస్‌యూజ్‌చేసే అవకాశం లేదుసార్. బహుశ అతనే ఈ కాల్స్ చేసి, రేపు పురిటి నించి భార్య తిరిగి వచ్చాక తను చేయలేదని నమ్మించడానికి ఇలా నాటకం ఆడుతుండి వుండాలి. మీరు అందుకు చక్కటి సాక్షి అవుతారు" చెప్పాడు టెక్నీషియన్.

వుంటుంది.

***

ఆదివారం శంకర్రావు విద్యాసాగర్ ఇంటికి భోజనానికి వెళ్ళాడు. పోలీస్ క్వార్టర్స్‌లో వుందా ఇల్లు. తనతో తెచ్చిన తాజా ఫోన్‌బిల్‌ని చూపించాడు శంకర్రావు విద్యాసాగర్‌కి. పింక్ రంగులో వీళ్ళ కాల్స్ హైలైట్ చేసి వున్నాయి. అవన్నీ ప్రీమియం ఫోన్ నంబర్లకే చేయబడ్డాయి. ఎప్పటిలా అన్నీ అర్ధరాత్రిళ్ళే చేయబడ్డాయి.

"దిసీజ్ టూమచ్. ఈ బిల్‌తో కలిపి పాతికవేలు ఈ ఫోన్ కాల్స్ కోసం నేను చెల్లిస్తున్నాను" విచారంగా చెప్పాడు శంకర్రావు.

విద్యాసాగర్ తన డిపార్ట్‌మెంట్ టెక్నీషియన్‌తో చెప్పాడా విషయం. ఇంకాస్త కూలంకషంగా చర్చించాడు.

"మీ ఫ్రండ్ ఫోన్‌ని ఎవరూ మిస్‌యూజ్‌చేసే అవకాశం లేదుసార్. బహుశ అతనే ఈ కాల్స్ చేసి, రేపు పురిటి నించి భార్య తిరిగి వచ్చాక తను చేయలేదని నమ్మించడానికి ఇలా నాటకం ఆడుతుండి వుండాలి. మీరు అందుకు చక్కటి సాక్షి అవుతారు" చెప్పాడు టెక్నీషియన్.

"ఆ ఆలోచన నాకు మొదటే వచ్చింది. కాని అతను అబద్ధం ఆడటంలేదు అన్న పాయింట్‌తో ఇన్‌వెస్టిగేట్ చేద్దామని. ఎనీ ఐడియాస్?"

"అతని కార్డ్‌లెస్‌ని రాత్రుళ్ళు ఎవరో దొంగతనం చేస్తుండి వుండాలి. కాని దాన్ని తను దిండుకింద పెట్టి పడుకుంటున్నానన్నాడు."

"అతని కార్డ్‌లెస్‌ని ఎవరయినా రాత్రివేళ తీసుకుని దాని స్థానంలో ఇంకోటి వుంచచ్చా? మళ్ళీ ఉదయం అదే పద్ధతిలో మార్చి వేటివి వాటి స్థానంలో వుంచచ్చాదొంగ."

"యస్ సార్. ఆ పాజిబిలిటీని ఇన్‌వెస్ట్‌గేట్ చేయమంటారా?"

" ఇద్దరం చేద్దాం. నా ఫ్రండ్ నిజాయితీపరుడయితే అనలా దొంగ ఫోన్‌ని ఎలా మిస్‌యూజ్ చేయగలుగుతున్నాడో తెలుసుకోవాలన్న ఇంట్రెస్ట్ ఎక్కువగా ఉంది నాకు. తర్వాతే నా ఫ్రండ్‌కి హెల్ప్ చేసే వుద్దేశం"

ఇద్దరూ శంకర్రావు ఇంటికెళ్ళారు.

"మీ ఇంటికెవరెవరు వస్తుంటారు?" ప్రశ్నించాడు విద్యాసాగర్.

"ఎవరూ రారు"

"అదికాదు. నువు ఆఫీస్ నుంచి వచ్చాక నీ కార్డ్‌లెస్ సెట్‌ని దొంగతనంగా తీసుకొని, దాని ప్లేస్‌లో ఇంకొకటి వుంచితే ఆ రాత్రి నీ ఫోన్‌ని వాడుకోవచ్చు. మర్నా వీళ్ళు నీ దగ్గరది తీసుకుని తనది పట్టుకుపోవచ్చు"

"నో అలా జరగడంలేదు. రెండు కారణాలు. ఒకటి రాత్రుళ్ళు ఎవరూ మా ఇంటికి రారు. రెండు నా కార్డ్‌లెస్ ఎత్తుకెళితే రాత్రుళ్ళు మా ఆవిడ నాకు తన పుట్టింటి నుంచి ఫోన్‌చేస్తే ఎలా మాట్లాడగలరు? ఒక్కోసారి తెల్లవారుఝామున చేస్తుంటుంది, పాప ఏడిచి మెలకువ వస్తే చేస్తుంది. కాని తనకార్డ్‌లెస్‌ని నా ఫోన్‌కి వుపయోగించలేరుగా?"

"నీ ఇంటి తాళం చెవిపోయి ఎప్పుడైనా దొరికిందా? ఐమీన్ నీ తాళం చెవి డూప్లికేట్ ఇంకెవరి దగ్గరయినా వుండి రాత్రిళ్ళు దొంగతనంగా ఇంట్లో ప్రవేశిస్తుండొచ్చుగా?" "నీది గాడ్రేజ్ లాకా" అడిగాడు విద్యాసాగర్.

"నో. పైగా నేను లోపల టవర్ బోల్ట్ అడ్డగడియ కూడా పెట్టుకుని పడుకుంటాను"

ముగ్గురూ కాసేపు మౌనంగా వుండిపోయారు. విద్యాసాగర్ అకస్మాత్తుగా అడిగాడు.

"నీకు కార్డ్‌లెస్ ఫోన్ ఎక్కడిది?"

"మా పక్కింటి వాళ్ళు అమెరికా నుంచి వస్తుంటే తెప్పించుకున్నాను"

"ఎంతకాలం క్రితం? ఏడెనిమిది నెలల క్రితం కదా?" అడిగాడు విద్యాసాగర్ మళ్ళీ.

"అవును ఏం?"

"వాళ్ళింట్లో టీన్స్‌లో వున్న కుర్రాడు వున్నాడా?"

"ఉన్నారు. ఇద్దరు. ఏం?"

విద్యాసాగర్ టెక్నీషియన్ వంక తిరిగి అడిగాడు.

"సేమ్ బ్రాండ్, సేమ్ మోడల్ ఇంకోదాంతో పక్కింట్లోంచి ఈ ఫోన్‌ని వుపయోగించుకోవచ్చా?"

"వాళ్ళదీ సేమ్ బ్రాండ్, సేమ్ మోడల్" చెప్పాడు శంకర్రావు వెంటనే.

"అది కుదరదు సార్. ప్రతికార్డ్‌లెస్ సెట్‌కి వేరే వేరే కోడ్స్ ఇస్తారు మేన్యుఫేక్చరర్లు. అలా ఒకే కార్డ్‌లెస్‌తో ఇంకో ఫోన్‌లోని సంభాషణ వినకూడదని, ఆ ప్రయివసీ మెయిన్‌టెయిన్ చేయడానికి కొన్ని వేల కోడ్‌లుంటాయి. అది అసాధ్యం".

"ఫోన్ కొన్నాక రెండు కార్డ్‌లెస్‌లలోని కోడ్‌లలో ఒకటి తొలగించి ఇంకోదాని కోడ్‌ని పెట్టుకోవచ్చా?" మళ్ళీ ప్రశ్నించాడు విద్యాసాగర్.

"అలా చెయ్యొచ్చు కాని దానికి ఎలక్ట్రానిక్స్ గురించి, చిప్స్ గురించి చాలా తెలుసుండాలి"

"పక్కింటి కుర్రాళ్ళలో విజయ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు" వెంటనే చెప్పాడు శంకర్రావు. అంతేకాదు. ఓసారి నా కార్డ్‌లెస్ సరిగ్గా పనిచెయ్యకపోతే తీసుకెళ్ళి రిపేర్ చేయించి తెచ్చిచ్చాడు కూడా"

సన్నగా నవ్వాడు విద్యాసాగర్.

"నా ఊహ నిజమై విజయ్ తవ కార్డ్‌లెస్ హేండ్‌ఫోన్‌ని శంకర్రావు కార్డ్‌లెస్ హేండ్‌సెట్ కోడ్‌కి మార్చి వుండకపోతే, అప్పుడు నా మిత్రుడు నిజంగా నిజాయితీపరుడు కాడు. ఉండు. అది చెక్ చేద్దాం".

"యూనిఫాం వేసుకుని రండిసార్" సలహా ఇచ్చాడు టెక్నీషియన్.

***

"ఛ! నమ్మలేకపోతున్నాను. ఎంతో అమాయకంగా కనిపించే విజయ్ ఇంతటి కపటా?" ఆశ్చర్యపోయాడు శంకర్రావు.

"సెక్స్‌కి ఎంత శక్తివంతమయిన ఆకర్షణ వుందంటే, అది అమాయకులని కూడా కపటులను చేయగలదు. నీ కాస్ట్‌తో అతను అంతర్జాతీయ సెక్స్ కాల్స్‌ని ఎంజాయ్ చేస్తూ వస్తున్నాడు. నేనది ఇన్‌వెస్టిగేట్ చేసి విజయ్ మీద విజయం సాధించినట్లు రేపు పేపర్లో వస్తే..."

"ఒద్దొద్దు. అమెరికా వెళ్ళి వృద్ధిలోకి రావలసినవాడు ఏదో తెలియక చేశాడు. వాళ్ళ నాన్న ఆ డబ్బు నాకు ఇచ్చేస్తానని చెప్పాడు. అది బావుండదు" విద్యాసాగర్ మాటలకి అడ్డుపడ్డాడు శంకర్రావు.

"అదికాదు ఇలాంటి వాడు..."

"నువ్వేం చెప్పొద్దిక. నేనసలు విజయ్ మీద ఫిర్యాదే చేయను"

"సరే నీ ఇష్టం" అసంతృప్తిగా అన్నాడు విద్యాసాగర్.

"చూస్తుండండి సార్. ఏదో ఒకరోజు అమెరికాలో అతనిలాంటి ఇంకేదో ఎలక్ట్రానిక్ జిమ్మిక్‌చేసి అక్కడి పోలీసులకి పట్టుబడ్డ వార్తని మనం పేపర్లో చదువుతాం." చెప్పాడు టెక్నీషియన్ విద్యాసాగర్‌కి.

"అప్పుడు అందరితోపాటు మనమూ చదివి వాడికింకా బుద్ధి రాలేదు" అనుకుంటాం. "మనం వదిలితేగా వాడసలు అమెరికా వెళ్ళేది. ఓసారి క్రిమినల్ కేసుకు శిక్షపడితే ఇంక అతన్ని అమెరికాకే రానివ్వరు"

చెప్పాడు విద్యాసాగర్. ★

## రచయితలకు మనవి

మన మాస 'పత్రిక'లో ప్రచురణార్థం రచయితల నుంచి కథలు, కవితలు, సాహిత్య వ్యాసాలు, విమర్శలు, సాహితీ సదస్సులపై సచిత్ర కథనాలను 'పత్రిక' ఆహ్వానిస్తున్నది. సమధికోత్సాహంతో రచయితలు తమ రచనలు పంపగలరని ఆశిస్తున్నది. ప్రచురణకు స్వీకరించిన ప్రతి స్క్రిప్టుకు వెంటనే పారితోషికం పంపే సత్సంప్రదాయాన్ని 'పత్రిక' ప్రతి నెలా నిలబెట్టుకుంటుంది.

మీ రచనలను పంపవలసిన చిరునామా:

**మోనికా పబ్లికేషన్స్**, 79బి జర్నలిస్టు కాలనీ,

జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500 033.